క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెన్‌పహాడ్ : మండలంలోని చీదెళ్ల సబ్‌స్టేషన్ పరిధిలో గల విద్యుత్ లైన్ల కింద అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు చీదెళ్ల గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఇన్‌చార్జ్ ఏఈ రమేష్ శనివారం తెలిపారు. అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ


ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీఓ ధార శ్రీనివాస్

నాగారం : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో శనివారం ఓటరు స్లిప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధార శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఓటరు స్లిప్‌లను బీఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి ప్రతిఓటరుకు అందించాలని సూచించారు. ప్రతిఓటరు వచ్చేనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటరు స్లిప్‌లను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి జలాభిషేకం


జలబిందెలతో వస్తున్న గౌడ కులస్తులు

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం గౌడ భక్తులు జలబిందెలతో కంఠమహేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ కులస్తులు వెలిశాల వెంకటరత్నం, సోమయ్య, గోపగాని కుమారస్వామి, బింగి వెంకటేశ్వర్లు, బింగి వెంకన్న, పులుసు సోమయ్య, మామిడి సోమయ్య, బుర్ర శ్రీనివాస్, గోపగాని లింగమూర్తి, గుండగాని రాజు, వెంకన్న, హరీష్, రాంమూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

అర్వపల్లి : ఎండల నేపథ్యంలో వన నర్సరీలోని మొక్కలు ఎండకుండా సంరక్షించాలని జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్ వన సేవకులకు సూచించారు. శనివారం గ్రామంలోని వననర్సరీని పరిశీలించి వన సేవకులకు సూచనలు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నీళ్లు పెట్టాలని కోరారు. ఎండిన మొక్కల స్థానంలో తిరిగి కొత్త మొక్కలు పెంచాలని, నర్సరీలో ఎప్పటికప్పుడు కలుపు మొక్కలను తొలగించాలన్నారు. ఆయన వెంట వన సేవకుడు మల్లెపాక యల్లయ్య, కూలీలు ఉన్నారు.

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు


బొడ్రాయికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

మద్దిరాల : మండలంలోని కుక్కడం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారం కొనసాగాయి. 4వరోజు భక్తులు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామం చుట్టూ బలిహారం చల్లారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామ మహిళలు నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయికి, మహంకాళమ్మ, మారమ్మ అమ్మ వార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఉత్సవాల్లో గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెడితే చర్యలు

మునగాల : ప్రస్తుత వేసవిలో రైతులు వరికొయ్యలకు నిప్పు పెట్టకుండా చూడాలని, నిప్పు పెట్టిన రైతులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి హరితహారం చెట్లు దగ్ధమవుతున్నాయని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు గ్రామాల్లో రైతులకు హరితహారం రక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు


గాజులమల్కాపురం గ్రామశివారులో రహదారి వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్


జల్మాలకుంటతండా శివారులో రహదారి వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

- రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- రక్షణ వలయాలు లేక మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- భయాందోళనలో ప్రజలు, వాహనదారులు

పెన్‌పహాడ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రైతు వ్యవసాయ పొలాలు పక్కన, రోడ్లకు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని గాజులమల్కాపురం, లింగాల, అనంతారం, దోసపహాడ్ గ్రామాల సమీపంలో ఇళ్లకు దగ్గరగా, అదే విధంగా సింగారెడ్డిపాలెం, పొట్లపహాడ్, అన్నారం, జల్మాలకుంట తండా గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేశారు. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని రైతులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్లపై వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయి. గతంలో పొట్లపహాడ్ గ్రామశివారులోని ప్రధాన రహదారి వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ధాన్యంలోడ్‌తో ఉన్న లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. రహదారుల వెంట ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో వాహనాలకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాహనదారులు వాపోతున్నారు. అదే విధంగా కిందకు వేలాడే విద్యుత్ తీగలతో పాటు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మరో చోటకు మార్చాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల రైతులు, వాహనదారులు వాపోతున్నారు. గ్రామాల్లో రోడ్ల వెంట తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో మూగజీవాలు తగిలి మృత్యువాత పడుతున్నాయని పాడి రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదభరితమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించడంతో పాటు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి

రోడ్డు పక్కన, తక్కువ ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు వెంట ఉండడంతో వాహనదారులకు ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గ్రామాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు అధికారులు వెంటనే రక్షణ వలయాలు ఏర్పాటు చేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలి.

– లింగయ్య, గాజులమల్కాపురం

సమస్య పరిష్కరించేందుకు చర్యలు



మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయడంతో పాటు కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సిబ్బందితో సరిచేయించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

– రమేష్, ఇన్‌చార్జ్ విద్యుత్ ఏఈ

సంక్షేమ పథకాలు అందేలా కృషి


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : కాంగ్రెస్ ప్రభుత్వం అందించే అన్నిరకాల సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ప్రతిఒక్కరికీ అందేలా కృషి చేస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 27వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు బైరు దుర్గయ్యగౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమస్యలు ఉన్నాయని ప్రజలు తనవద్దకి రావడం కాదని, ప్రతి వార్డులో కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు తానే వస్తానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాంకేతికంగా ఓడినప్పటికీ నైతిక విజయం తనదేనన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ సొమ్మును ఎలా కాజేయాలో చూశారే తప్పా ప్రజా సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల్లో 5హామీలను అమలు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ కారణంగా మిగతా హామీలు ఆలస్యం అవుతుందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. త్వరలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను పిలిపించి పట్టణ, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ వార్డు కమిటీలను ఏర్పాటు చేయించి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నియోజకవర్గంలో 5వేల ఇళ్లు కట్టించే బాధ్యత తనదేనన్నారు. ప్రజలు ఏదైనా పని ఉంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, నాయకులు కొప్పుల వేణారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మి మృతికి సంతాపం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన నారాయణ లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, నారాయణ ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

- ఎమ్మెల్యే మందుల సామేల్


జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యే సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, నాయకులు బాణాల సుదర్శన్‌రెడ్డి, ఎండీ ఫజురుల్లా, బత్తుల నాగమల్లు, కూసు వెంకన్న, పులుసు రవి, బిక్కి శ్రీనాథ్, సురేష్, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం


ఉపాధికూలీలతో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నాగారం : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి కోరారు. శనివారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలను కలిసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జహంగీర్ 35ఏళ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. తాగునీరు, సాగునీరు మూసీ నది ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించిన ప్రజా నాయకుడు జహంగీర్ అని అన్నారు. సీపీఎం పోరాటాల ఫలితంగానే పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు. మోదీ ప్రభుత్వం దేశ సంపదని ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ అంబానీ, ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న జహంగీర్‌ను రాజకీయాలకు అతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జె.నర్సింహారావు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఫార్మా రంగానికే అధిక ప్రాధాన్యం


విద్యార్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న స్టార్ టెక్ ఈడీ ఉపేంద్ర ఎం.త్రిపాఠి

చివ్వెంల(సూర్యాపేట) : భవిష్యత్‌లో ఫార్మా రంగానికే అధిక ప్రాధాన్యం ఉంటుందని స్టార్ టెక్ కంపెనీ ఈడీ ఉపేంద్ర ఎం.త్రిపాఠి అన్నారు. శనివారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామశివారులోని ప్రతిష్ఠా ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసి, డీ ఫార్మసి, ఫామ్ డీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకుంటే మంచి ఉద్యోగాలను పొందవచ్చునన్నారు. అనంతరం కళాశాల నుంచి 12మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శివరామకృష్ణ, ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, సెక్రటరి విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాచిరెడ్డిపల్లిలో కేంద్ర బలగాల కవాతు


మాచిరెడ్డిపల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పారామిలటరీ, పోలీసు బలగాలు

నాగారం : ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో కేంద్ర పారామిలటరీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మండలంలోని వర్ధమానుకోట, డి.కొత్తపల్లి, మాచిరెడ్డిపల్లి గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు రక్షణ, భద్రత కల్పించడం కోసం పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి, పారామిలటరీ దళాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంటాలైన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి


ధాన్యం ఎగుమతిని పరిశీలిస్తున్న అధికారులు

అర్వపల్లి : కొనుగోలు కేంద్రాల్లో తూకాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలని మండల వ్యవసాయ అధికారి రావి శశిధర్‌రెడ్డి, సెర్ప్ మండల ఏపీఎం మల్లేష్ సూచించారు. శనివారం మండల పరిధిలోని రామన్నగూడెం, అర్వపల్లి, వేల్పుచర్ల, కుంచమర్తి, అడివెంల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. వారి వెంట వీఓఏలు కృష్ణకుమారి, సుజాత, సరిత, భవాని, శంకర్, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

మునగాల : సహజసిద్ధ పద్ధతులతో కూరగాయల సాగు చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య కోరారు. మండల కేంద్రంలో కూరగాయల సాగు చేస్తున్న రైతులకు ఆయన శనివారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రోజురోజుకూ సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరుగుతుందని, ఈ విధంగా పండించిన కూరగాయలను ఆహారంగా తీసుకుంటే ప్రజలు జబ్బుల పాలవుతున్నారని, చాపకింద నీరులా క్యాన్సర్ వ్యాధి సోకుతుందని హెచ్చరించారు. పశువుల ఎరువులు, జీవామృతం, ఘన జీవామృతం వాడాలని, కూరగాయలలో ఆశించే చీడపీడల నివారణకు వేపగింజల ద్రావణం, నీమాస్త్రం, దశపత్ర కషాయం వాడి సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు పాపారావు, పుల్లయ్య ఉన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం


సూర్యాపేటలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బడుగుల లింగయ్యయాదవ్


నాగారం : కేక్‌కట్ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఉద్యమాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజా ఉద్యమాలను మరింత బలంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పుట్టుక ఓ సంచలనం

నాగారం : బీఆర్ఎస్ పార్టీ పుట్టుక ఓ సంచలనమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తన స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టుక ఓ సంచలనమని, ఆత్మగౌరవం, అభివృద్ధి పరిమళాలు అందుకున్న స్వీయరాజకీయ పార్టీ బీఆర్ఎస్ అని కొనియాడారు. మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో గులాబీ పార్టీ ప్రస్థానం అనితర సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, ఎల్క సైదులు, కన్నెబోయిన భద్రయ్య, దేవరకొండ మురళి, అనంతుల మల్లయ్య, చిప్పలపల్లి రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, యారాల రాంరెడ్డి, యారాల నర్సింహారెడ్డి, మల్యాల అశోక్, ఈదుల కిరణ్, మురళి, వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ జెండాను మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తునికి సాయిలు, గొడిచర్ల సత్యనారాయణ, మల్లెపాక వెంకన్న, తడకమళ్ల రవి, నాగమల్లు, గోపగాని శ్రీనివాస్, రాములు, వెంకటేష్, మల్లిఖార్జున్, మల్లేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ జెండాను ఆవిష్కరించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుమలరావు, వడ్లాణం మధుసూదన్, అమృతరెడ్డి, రావుల వెంకన్న, నర్సయ్య, శ్రవణ్‌కుమార్, కోలగాని వెంకన్న, వల్లపు యాకయ్య, బీఎస్ ముదిరాజ్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమైఖ్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి 14సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. స్వరాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తొనుకునూరి సాయిలుగౌడ్, తిర్మల్‌రావు, కొచ్చర్ల బాబు, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, బత్తుల విజయ్‌కుమార్, సైదులు, మొగుళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో పొట్టిపాక సైదులు, కొప్పుల భరత్‌రెడ్డి, గోసుల విజయ్, కడారి నరేష్, ప్రభు, దశరథరామారావు, ఓర్సు వెంకన్న, సుందర్, రవీందర్, పున్న హరిప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : పట్టణంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పానుగంటి నర్సింహారెడ్డి, బత్తుల శ్రీధర్, సురేందర్, రామ్మూర్తిగౌడ్, యాకూబ్, షకీల్, వీరన్న, పాక వెంకన్న, నరేష్, మల్లయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.


నాగారంలో..


తిరుమలగిరిలో..


అర్వపల్లిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్ తదితరులు


తుంగతుర్తిలో..


మద్దిరాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఏ రజాక్


నూతనకల్‌లో..

ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి


ఆత్మకూరు (ఎస్) : మాట్లాడుతున్న సైదులు


దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎల్ పద్మ

ఆత్మకూర్ (ఎస్) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలను దోపిడీ చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కోడులుగా తెచ్చి శ్రామిక వర్గ హక్కులకు మరణ శాసనం రాసిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 4నెలలు అవుతున్నా కార్మిక శాఖకు మంత్రిని కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ సబ్ డివిజన్ నాయకులు దేగల వెంకటకృష్ణ, కొండేటి సంజీవరెడ్డి, అరుణోదయ జిల్లా నాయకు లు సామ నర్సిరెడ్డి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, గుణగంటి శీను పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీని ఓడించాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను లేకుండా చేసిన కేంద్రంలోని బీజేపీని ఓడించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్టూ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా విభజించి 15చట్టాలను అడ్రస్ లేకుండా చేశారని విమర్శించారు. 138వ మేడే కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్‌డీ.సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి వాజిద్, సభ్యులు చిత్తలూరు లింగయ్య, సయ్యద్, కరుణాకర్, మంగ తదితరులు పాల్గొన్నారు.